# అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించాలి

- కాంగ్రెసోళ్లు చేసేదేమీలేదు
- మంచి చేసే వారికి అండగా నిలవాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి
- ముమ్మరంగా ప్రచారం



పట్టణ ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



బీఆర్ఎస్‌కు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే

జడ్చర్ల టౌన్, నవంబర్ 15 : జడ్చర్లలో సమగ్రా భివృద్ధికి పాటుపడ్డామని, మరో సారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు విద్యానగర్‌కాలనీ, పద్మావతికాలనీ, ఆల్మాస్‌కాలనీవాసులతో ఎమ్మెల్యే సమా వేశాన్ని నిర్వహించారు. పదేండ్లలో జడ్చర్లలో చేపట్టిన అభివృద్ధిని వివరిం చారు. కరెంటు, నీళ్ల కష్టాలు తీరాయని, గల్లీగల్లీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేశామన్నారు. కేవలం ఎన్నికలప్పుడు వచ్చే కాంగ్రెసోళ్లను నమ్మొద్దని, వారు చేసేదేమీలేదని తేల్చిచెప్పారు. పనిచేసే వారిని గెలిపించి జడ్చర్ల పట్టణంలో మరింత అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా కాలనీవాసులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సత్కరించారు. జడ్చర్ల అభివృద్ధికి పాటుపడుతున్న లక్ష్మారెడ్డికి మా మద్దతు అంటూ ఆయా కాల నీ ప్రజలు తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని వాల్మీకినగర్, శ్రీరాంనగర్, శాంతినగర్, శివా జీనగర్, సర్దార్ వల్లభా య్‌పటేల్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరిం చారు. ప్రతి కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిం చామని చెబుతూ మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కారుగుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం మరో సారి అధికా రంలోకి వస్తే సౌభాగ్యలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ప్రతినెలా రూ.3వేలు అందిస్తామన్నారు. తెల్లరేషన్‌కార్డు ఉన్నవారికి రూ.5లక్షల బీమాతోపాటు సన్నబియ్యం ఇస్తామన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల సంక్షేమానికి కృషి

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- 300 మంది బీఆర్ఎస్‌లో చేరిక
- ముదిరాజ్‌లంతా బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి
- మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్ కులస్తులతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

భూత్పూర్, నవంబర్ 15 : అన్నివర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని, కులవృత్తులతో ఆర్థికసాయం అందించి అండగా నిలిచారని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం భూత్పూర్‌లోని కేవీఎన్ ఫంక్షన్‌హాల్‌లో ముదిరా జ్‌ల చేరిక కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరా జ్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో 300మంది ముదిరాజ్‌లు, 150మంది మందుల కులస్తులు చేరారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని కులాలు, మతాలకు సీఎం కేసీఆర్ సమాన ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. అందులో భాగంగానే కులవృత్తులకు ప్రోత్సాహం అందించి అండగా నిలిచినట్లు తెలిపారు. వివిధ వృత్తుల వారికి ఆర్థిక సాయం అందిం చడంతో పాటు బీమా కల్పిం చినట్లు వెల్లడిం చారు. పదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

**బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి : మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్**



ఎమ్మెల్యే ఆల వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ మాట్లాడుతూ ముదిరాజ్‌లు బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పెద్ద మెజార్టీతో గెలిపించాలని కోరారు. కరివెనకు పాల ముూరు–రం గారెడ్డి ప్రాజెక్టును సాధించిన ఘనత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిదేనని అన్నారు. కరివెన ప్రాజెక్టు పనులు పూర్తయితే చుట్టుపక్కల గ్రామాల ముదిరాజ్‌లకు చేపల పెంపకానికి ఎంతో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీ, వలలు, వాహనాలు అందించి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. కరివెన ప్రాజెక్టులో ఒక్కసారి కోటి చేప పిల్లలను వదలవచ్చని, దీనిద్వారా ఏడాదికి రూ.100కోట్ల వ్యాపారం జరుగుతుందని తెలిపారు. అనంతరం బీజేపీ నాయకులు మల్లేశ్, వెంకట్‌రా జుతో పాటు300మంది, అదే విధంగా మందుల కులస్తులు 150మంది ఎమ్మెల్యే ఆల, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అశో క్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు మనెమోని సత్యనా రాయణ, గోప్లాపూర్ సత్యనా రాయణ, సాయిలు, బాలస్వామి, వెంకటయ్య, శేఖర్, బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారా యణగౌడ్, మురళీధర్‌గౌడ్, అహ్మద్, యాసిన్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే వాహనం తనిఖీ..**

మండలం లోని వెల్కిచర్ల శివారులో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం ప్రచా రానికి వెళ్తుండగా అధికారులు వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు. తనిఖీల్లో ఏమీ దొరకకపో వడంతో ఎమ్మెల్యే అక్కడి నుంచి బయలుదేరి వెళ్లారు.


# బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- మరోసారి ఆశీర్వదిస్తే మరింత ప్రగతి
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- ఇంటింటి ప్రచారం, రోడ్‌షో



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారా యణపేట రూరల్, నవంబర్ 15 : నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత ప్రగతి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని కొల్లం పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టారు. అలాగే బోయిన్‌పల్లితండా, బోయిన్‌పల్లి, చిన్నజట్రం గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. వృద్ధులు, మహిళలు, యువతను ఆప్యాయంగా పలుకరిస్తూ కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాం లోనే అభివృద్ధి సాధ్యమైం దన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేశా రన్నారు. అంతేకా కుండా గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా పదేండ్లలోనే ఊహించని అభివృద్ధి చేసినట్లు వివరిం చారు. తెలం గాణలో అమలు చేసే సంక్షేమ పథకాలు మరెక్కడా లేవని, పేదలపై సీఎం కేసీఆర్‌కు అమితమైన ప్రేమ ఉందన్నారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే నష్టపో తామని, ప్రజలు ఆలో చించిఓటు వేయాలని కోరారు. అనంతరం మండలం లోని కొల్లం పల్లికి 30మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. పార్టీలో చేరిన వారిలో హాజీమేస్త్రీ, షాయెద్, ఎండీ జలీల్, ఇబ్రహీం, ఆశన్న, నర్సిం హులుతో పాటు 25 మంది ఉన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివా స్‌రెడ్డి, జెడ్పీటీసీ అంజలి, పీఏసీసీఎస్ చైర్మన్ నర్సిం హారెడ్డి, సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ దామో దర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ తాజుద్దీన్, ఉపసర్పంచ్ వడ్డెప్ప, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వే పూరిరాములు, మైనార్టీ మండలాధ్యక్షుడు అలీశేర్, ఉపాధ్యక్షుడు ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



కొల్లంపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

# ఆలోచించి ఓటు వేయాలి

- కాంగ్రెస్‌ను నమ్మితే చీకటి రాజ్యమే
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- మక్తల్‌లో ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చిన్నగోప్లాపూర్ గ్రామస్తులు

మక్తల్ టౌన్, నవంబర్ 15 : గ్యారెంటీ లేని ఆరు గ్యారెంటీలతో వస్తున్న కాంగ్రెస్‌ను నమ్మితే చీకటి రోజులు వస్తాయని, ప్రజలు ఆలో చించి ఓటు వేయాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్తల్ మండలంలోని చిన్నగోప్లాపురంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారెంటీ లేని ఆరు గ్యారెం టీలను చెబుతూ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే మోసపో తామన్నారు. ఇవే ఆరు గ్యారెం టీలతో కర్ణాటకలో ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసిన పాపానికి నేడు గోసపడుతున్నారన్నారు. తాగడానికి నీళ్లు, 5గంటల కరెంటుతో తంటాలు పడుతున్నారని తెలిపారు. పంటలు ఎండి రైతులు రోడ్లపైకి వచ్చి రాస్తారోకోలు చేస్తుంటే ఒక్కడొచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు విమర్శించారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రజల జీవితాలు బాగుపడుతున్నాయని, మరో సారి మోసగాళ్లను నమ్మి నట్టేట మునగవద్దని కోరారు. సీఎం కేసీఆర్ హయాంలోనే పదేండ్లలోనే అభివృద్ధి, సంక్షేమంలో తెలం గాణ దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి చేరుకున్నదన్నారు. మన రాష్ట్రంలోని పథకాలు ఇతర ఏ రాష్ట్రాల్లోనూ అమలు కావడం లేదన్నారు. ప్రజలు ఆలో చించి ఓటు వేయాలని, లేదంటే కష్టపడి సాధించిన ప్రగతి వెనక్కివెళ్లిపో తుందన్నారు. సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసేందుకు ప్రజలంతా బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలోని ఇతర పార్టీలకు చెందిన 50మంది కార్యకర్తలు ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పసుపుల సర్పంచ్ దత్తప్ప, చిన్నగోప్లాపూర్ సర్పంచ్ కృష్ణయ్యశెట్టి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, విష్ణురెడ్డి, వీరారెడ్డి, హన్మంతు, శంకరయ్య, శంకరయ్యగౌడ్, నారాయణగౌడ్, గోవిందు, ఆవుల శీను, చెన్నప్ప, సుధాకర్ గౌడ్, లక్ష్మణ్‌తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి